ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.06-07-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.
2. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు.
3. కృష్ణ పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ కు వరద నీరు వస్తోంది.
4. ఈ రోజు ఆషాఢ ఏకాదశి సందర్భంగా తొలి ఏకాదశి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవ ఆలయాలకు భక్తులు ఈ వేకువ జాము నుంచే తరలి వస్తున్నారు.

.......................................................

**హరీష్ రావు – కాళేశ్వరం**

కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు.‘‘మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉందని నీటిని తీసుకునే అవకాశం ఉన్నా..నీటిని ఎందుకు తీసుకోవడం లేదని, నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుందన్నారు. డెస్క్

**Senior citizens welfare:**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి సంతానంపై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రామగుండం ఎఫ్‌సీఐ ఏరియాకు చెందిన ఓ వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూడడం లేదని, తన భర్త నిర్మించిన ఇంటి నుంచి తన కుమారుడిని ఖాళీ చేయించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007లోని సెక్షన్ (23), సెక్షన్ 21(3)(బీ) ప్రకారం అర్జీదారు భద్రత, శ్రేయస్సు, గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని కేసు విచారణ చేపట్టిన కలెక్టర్, 30 రోజులలోగా ఇల్లు ఖాళీ చేయాలని వృద్ధురాలి కుమారుడిని ఆదేశించారు.

--Peddapalli PTC

**Babu Jagajjivan Ram :**

స్వాతంత్ర్య సమరయోధుడు , భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి, ఈ సందర్భంగా ఈ రోజు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో బాబూ జగజ్జీవన్ రామ్ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బాబూ జగజ్జీవన్ రామ్ కు ఈ రోజు ఘన నివాళులు అర్పించారు. దేశంలో సామాజిక సమానత్వం కోసం, అణగారిన గారిన వర్గాల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం అలుపెరుగని పోరాటం సాగించారని అంటూ మంత్రి జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులర్పించారు. దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని నల్లగొండలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి మాధవి అన్నారు.

--పిటిసి సంగారెడ్డి

**సిగాచి... కలెక్టర్ పి ప్రావీణ్య**

సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు మండలం, పాశ మైలారం పారిశ్రామికవాడ లోని సిగాచి ఫార్మా పరిశ్రమలో ఇంకా ఆచూకీ తెలియని కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ ప్రావిణ్య తెలిపారు. ఈ ప్రమాదంలో

ఇప్పటివరకు మొత్తం 40 మంది కార్మికులు మృతిచెందగా వీరిలో 38 మంది కార్మికుల మృతదేహాలు గుర్తించి పోస్టుమార్టం అనంతరం, మృతదేహాలను వారి బంధువులకు అప్పగించినట్టు కలెక్టర్ తెలిపారు. ఇద్దరు కార్మికుల మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న 9 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించ లేదని తెలిపారు. వీరి ఆచూకీ కోసం ప్రమాద స్థలం వద్ద శిథిలాల తొలగింపు పనులు చురుకుగా సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

--సంగారెడ్డి , పిటిసి

**యాదాద్రి –మార్నింగ్ వాక్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఈ రోజు ఉదయం జరిగిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. "గుడ్ మార్నింగ్ ఆలేరు" కార్యక్రమం ద్వారా ప్రజలతో ఆయన మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు వార్డుల్లో కాలినడకన తిరుగుతూ స్థానికులను కలిశారు.

--పిటిసి, యాదాద్రి భువనగిరి

**Asifabad Tailoring Training:**

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో వసుధ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళలకు టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ జోన్ ఎన్ఫార్మెంట్ అధికారి అచ్చేశ్వర్రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.

**సౌండ్ బైట్ …………**

--పిటిసి, ఆసిఫాబాద్

**తొలి ఏకాదశి –**

ఈరోజు ఆషాఢ ఏకాదశిని తొలి ఏకాదశి పర్వదినంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవ ఆలయాలను భక్తులు వేకువ జామునుంచే పెద్ద ఎత్తున దర్శిస్తున్నారు. ఆషాఢ ఏకాదశి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఈ రోజు ఉదయం నుంచే భక్తుల రద్దీ మొదలైంది.హైదరాబాద్ లోని వైష్ణవ ఆలయాలు, ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం, కరీంనగర్ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయాలను భక్తులు ఈ వేకువజామునుంచే దర్శించి పూజలు చేస్తున్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తొలి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలోని పలు వైష్ణవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయాలని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

-పిటిసి,యాదాద్రిభువనగిరి, కరీంనగర్, హైదరాబాద్,సంగారెడ్డి,జగిత్యాల

**రేబీస్ నివారణకు ఉచిత టీకాల కార్యక్రమం**

రేబీస్ వ్యాధి నివారణలో భాగంగా భువనగిరి పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో ఈ రోజు ఉచిత రేబీస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా. ఎస్. మోతిలాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసిస్టెంట్ డైరెక్టర్ డా. కె. గోపిరెడ్డి మాట్లాడుతూ, "చికిత్స కన్నా నివారణ మెరుగైనదన్న విధానాన్ని అనుసరించి, మానవులకు సంక్రమించే రేబీస్

వ్యాధిని ముందుగానే నిరోధించేందుకు మూడు నెలలు దాటిన కుక్కలకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్టు తెలిపారు..

---యాదాద్రి భువనగిరి,పిటిసి

**వరదనీరు....**

కృష్ణా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ కు వరద నీరు వస్తోంది.. ఎగువన ఉన్న శ్రీశైలం రిజర్వాయర్‌కు జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి దాదాపు లక్షా 80వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో, కుడి ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 60వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.. ప్రస్తుతం శ్రీశైలంలో నీటి నిల్వ 878.80 అడుగులకు చేరింది.. వరద ఉధృతి ఇలాగే ఉంటే మంగళవారం లోగా శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉంది. ఇక నాగార్జున సాగర్ కు 58వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా ఎడమ కాలువకు 3వేల క్యూసెక్కులు, హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మరో 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు..

--పిటిసి, నల్లగొండ

**మధిర- ఉప ముఖ్యమంత్రి**

మధిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధిరలో 100 కోట్ల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. మధిర ట్యాంక్ బండ్ విస్తరణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మధిర పట్టణాన్ని అనుసంధానం చేస్తూ హైవేలు కూడా నిర్మాణంలో ఉన్నట్టు తెలిపారు.

PTC, khammam

**ఇండ్ల పట్టాలు :**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పర్యటించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరు మండలంలో పోచమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటపల్లి మండలం లో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంత్రి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

పిటిసీ, మంచిర్యాల జిల్లా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాది కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్ లో, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాత నగర్ మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, ఇళ్ళ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు.

PTC- B.KGM